మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :133 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 09-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## తెలంగాణ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేసింది. గల్ఫ్‌లో కార్మికులు చనిపోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనుంది ప్రభుత్వం. ప్రవాసి ప్రజావాణి పేరుతో ఫిర్యాదులను స్వీకరించనుంది. గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

ఎండమావులు దాహం తీర్చలేవు.. ఎడారి దేశంలో పనికిపోతే అప్పులు తీరవు.. దీపానికి అట్రాక్ట్ అయ్యే పురుగుల్లా.. గల్ఫ్ దేశాలకు ఎగిరిపోయి.. అక్కడే పిట్టల్లా రాలిపోతున్నారు. అప్పులు తీర్చలేక.. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబాలు పడే ఆవేదన వినే వారే కరువయ్యారు. స్థానికంగా ఉపాధి కల్పించని ప్రభుత్వాలు కనీసం పొరుగు దేశం నుంచి వారి శవాలను కూడా రప్పించలేకపోతున్నాయి. మోడు వారిని జీవితాల్లో ఏ రేడు వెలుగులు నింపుతాడోనని కళ్లలో వత్తులేసుకుంటున్నారు బాధితులు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తూ దురదృష్టవశాత్తూ మరణించిన తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. దీనికి సంబంధించి జీవో నెంబర్ 216 ద్వారా అధికారిక ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి.

కార్మిక సంక్షేమానికి తొలి అడుగు:

తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిసారిగా గల్ఫ్ ప్రాంతాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఈ విధమైన ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం గమనార్హం. ఈ నిర్ణయం లక్షల మంది గల్ఫ్ కార్మికులకు ఉపయోగపడనుంది.

ఎవరికి వర్తిస్తుంది..?:

ఈ ఎక్స్‌గ్రేషియా బహ్రెయిన్, కువైట్, ఒమాన్, ఖతార్, సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి 7 గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న తెలంగాణ వలస కార్మికులకు వర్తిస్తుంది. 2023 డిసెంబర్ 7 లేదా ఆ తర్వాత చనిపోయిన గల్ఫ్ కార్మికులకు ఇది అమలులోకి వస్తుంది. మరణానికి కారణం ఏదైనా ఈ పరిహారం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది, అంటే సహజ మరణం, ప్రమాదం, అనారోగ్యం, లేదా ఏదైనా ప్రమాదకర పరిస్థితుల్లో మరణించిన వారికి ఇది వర్తిస్తుంది.

పరిహారం కోసం దరఖాస్తు విధానం:

ఈ ఎక్స్‌గ్రేషియా కోసం గల్ఫ్ ప్రాంతాల్లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులు అంటే జీవిత భాగస్వామి, పిల్లలు లేదా తల్లిదండ్రులు తమ స్థానిక జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు చేసుకోవాలి. మరణం జరిగిన తేదీ లేదా మృతదేహం స్వీకరించిన తేదీ నుంచి 6 నెలలలోపు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

దరఖాస్తు చేసేటప్పుడు సమర్పించాల్సిన సర్టిఫికెట్లు:

- మరణ ధృవీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్)
- రద్దు చేసిన పాస్‌పోర్ట్
- గల్ఫ్ లేదా ఇరాక్ దేశాల్లో పని చేసిన రుజువు (వర్క్ వీసా, ఉద్యోగ ఒప్పందం వంటి పత్రాలు)
- అర్హులైన కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతా వివరాలు

తెలంగాణ ప్రభుత్వ సంకల్పం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ వలస కార్మికుల ఈ ఎక్స్‌గ్రేషియా పరిహారం గల్ఫ్ కార్మికులకు భరోసా కలిగించే కీలక చర్యగా నిలుస్తుందంటున్నారు కాంగ్రెస్ %చీ=×% నేతలు.

## ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాబోధన..



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం: తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ 2లో

## మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు..

### రేవంత్‌కు మందకృష్ణ హెచ్చరిక



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, అక్టోబర్ 8: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ రేపు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 2లో

## గెలుపు వాకిట బోర్లాపడ్డ కాంగ్రెస్..



**నమస్తే హైదరాబాద్ :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్ అంచనాలే నిజమవుతాయన్న ధీమాతో ఓట్ల లెక్కింపు ప్రారంభించడంతోనే సంబరాలు చేసుకుని కాంగ్రెస్ పార్టీ అభాసుపాలైంది. ఇప్పటికీ ఓటమిని అంగీకరించకుండా కేంద్ర ఎన్నికల సంఘంపై నెపాన్ని నెట్టేసే ప్రయత్నం చేస్తోంది. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (%దీఖీ%) ఓవైపు సహజంగా ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేకత, జాట్ సామాజికవర్గంలో నెలకొన్న ఆగ్రహం, దేశానికి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని తెచ్చిపెట్టిన క్రీడాకారుల్లో కొందరు రాజకీయా ఆరంగేట్రం చేసి కాంగ్రెస్ పక్షాన నిలబడడం, రైతు ఆందోళనలు, పెరిగిన ధరలు, నిరుద్యోగం, అగ్నివీర్ పథకంపై అసంతృప్తి వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంది. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీని బలమైన ప్రత్యర్థి ఎవరైనా సునాయాసంగా ఓడించవచ్చు. అయితే అలా వ్యతిరేకించే వర్గాలను ఆకట్టుకుని, వారిలో నమ్మకాన్ని కల్గించగల్గితేనే విజయం సిద్ధిస్తుంది. ఎగ్జిట్ పోల్ అంచనాల కంటే ముందు నుంచే హర్యానాలో అధికారపక్ష వ్యతిరేక వాతావరణం గురించి విస్తృతంగా చర్చ జరిగింది. ఈ రాష్ట్రంలో ఎన్నికల రాజకీయాలను ప్రభావితం చేయదగ్గ వర్గాలైన కిసాన్ (రైతులు), నవ్‌జవాన్ (యువత), పహిల్వాన్ (రెజ్లర్లు) బాహాటంగానే తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ తరహా నెరేటివ్ (కథనం)ను రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేసింది. ఈ లెక్కన చూస్తే కాంగ్రెస్ పార్టీయే గెలుపొందాలి. కానీ అలా జరగలేదు. విజయం వాకిట గ్రాండ్ ఓల్డ్ పార్టీ బొక్కబోర్లా పడింది. ఇందుకు దారితీసిన కారణాల్లో కాంగ్రెస్ స్వయంకృతాపరాధాలే ఎక్కువ.

బెడిసికొట్టిన జాట్-దళిత కాంబినేషన్

ఎన్నికలను ప్రభావితం చేసే ఇతర అంశాలు ఎన్నున్నా.. సామాజిక సమీకరణాలు పోషించే పాత్ర అంతా ఇంతా కాదు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాట్- దళిత %-% మైనారిటీ కాంబినేషన్ ఆధారంగా గెలుపొందాలని భావించింది. హర్యానా సమాజంలో వ్యవసాయ పెత్తందారీ వర్గంగా ఉన్న జాట్లు వ్యవసాయంతో పాటు రాజకీయంగా ఆధిపత్యాన్ని కలిగి ఉన్నారు. ఈ 2లో

## హర్యానాలో బీజేపీ 'హ్యాట్రిక్'



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: రెండు సార్లు వరుసగా అధికారంలో ఉ ండటంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు కమలం పార్టీపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చనే 'ఎగ్జి పోల్స్' అంచనాలు తలకిందులు చేస్తూ భారతీయ జనతా పార్టీ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసింది. 48 సీట్లు గెలుచుకుని వరుసగా 'హ్యాట్రిక్' విజయంతో సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 46 సీట్ల మెజారిటీ మార్క్‌ను సునాయాసంగా దాటడంతో బీజేపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. హర్యానాలో ఒక పార్టీ వరుసగా మూడుసార్లు అధికారంలోకి రావడం కూడా ఇదే మొదటిసారి. గత హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన 41 (ఉదయంపూర్ ఉప ఎన్నికతో కలిపి) సీట్ల కంటే ఈసారి ఎక్కువ సీట్లు సాధించడం ద్వారా బీజేపీ సరికొత్త రికార్డును సైతం సాధించింది పదేళ్ల తర్వాత హర్యానాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందంటూ మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులయ్యారు. అధికారంపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ 37 సీట్లతో మ్యాజిక్ మార్క్‌కు దూరంగా ఉండిపోయింది.

## రాహుల్ గాంధీ 'జిలేబి' పాచిక అట్టర్ ఫ్లాప్



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా వినిపించిన రెండు అంశాలు ఒకటి జాట్‌లు , రెండు జిలేబీలు కాంగ్రెస్ పార్టీ అయితే ఈ రెండు అంశాలపై గట్టి ఆశలే పెట్టుకుంది. అయితే ఆ ఆశలపై ఓటర్లు నీళ్లు చల్లారు. మంగళవారంనాడు వెలువడిన హర్యానా ఎన్నికల ఫలితాలపై ఈ రెండు అంశాలు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాయి. మంగళవారం ఓట్ల లెక్కింపు తొలిరౌండ్లలో కాంగ్రెస్ అధిక్యంలో కొనసాగుతున్నట్టు ఫలితాలు రావడంతో ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలు జిలేబీలు పంచుకుంటూ సందడి చేశారు. అయితే ఆ తర్వాత రౌండ్లలో బీజేపీ దూసుకెళ్లడంతో జిలేబీలు పంచుకోవడం బీజేపీ వంతైంది. బీజేపీ ప్రధాన కార్యాలయానికి పెద్దఎత్తున జిలేబీలకు ఆర్డర్ కూడా ఇచ్చారు.

# ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాబోధన..

నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు.

## గెలుపు వాకిట బోర్లాపడ్డ కాంగ్రెస్..

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే ముఖ్యమంత్రిగా జాట్ వర్గం నేతలే ఉండేవారు. అలాంటి జాట్లకు గత పదేళ్లుగా రాజకీయంగా ఎలాంటి ఆధిపత్యం లేకుండా పోయింది. భారతీయ జనతా పార్టీ జాటేతర వర్గానికి చెందిన నేత మనోహర్ లాల్ ఖట్టర్‌కు 9 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించగా.. ఏడాది కాలంగా ఓబీసీ వర్గాలకు చెందిన నయాబ్ సింగ్ సైనీ సీఎంగా ఉన్నారు. ఈ చర్య జాట్లలో తీవ్ర ఆగ్రహానికి, అసహనానికి కారణమైంది. దీంతో ఆ వర్గంలో మెజారిటీ ఓటర్లు బీజేపీ పట్ల వ్యతిరేకత మాత్రమే కాదు, ద్వేషాన్ని కూడా పెంచుకున్నారు. ఫలితంగా బీజేపీ ని వ్యతిరేకించే బలమైన పార్టీ కాంగ్రెస్‌కు అండగా నిలవాలని వారు నిర్ణయించుకున్నారు. రైతులుగా, పహిల్వాన్లుగా ఎక్కువ సంఖ్యలో ఉన్న జాట్లకు కాంగ్రెస్ పెద్దపీట వేసింది. తమ రాష్ట్ర విభాగంలో జాట్ వర్గం నేత, మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది.

# మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు..

నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయాలని.. కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని నేతలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పోరేటర్ దొంతిరిహరి శంకర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఈ పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దలు,అందరూ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు..

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా



నమస్తే హైదరాబాద్ : రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అనీఫ్ అహ్మద్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన పిఆర్టి యు టీఎస్ 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయనను రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదురుకుంటున్న సమస్యలపట్ల ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు పసల విజయానంద్, కార్యదర్శి సోమ్లానాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అయన అన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు..-హాజరైన వజ్రెష్ యాదవ్



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ డైరెక్టర్లు జంగాచారి,ఎర్ర అయిలేష్ యాదవ్, పవన్ గౌడ్, నాగరాజు, మహేష్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్, మణిరాం నాయక్, ప్రశాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి ఆలయంలో రాజేశ్వర్ రెడ్డి ఏర్పటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమం ను ప్రారంభించిన సత్తి రెడ్డి



పోచారం అక్టోబర్ 8 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మ వారు లక్ష్మీ దేవి అవతరం దర్శనము ఇచ్చారు. అనంతరం బొయపల్లి రాజేశ్వర్ రెడ్డి ఏర్పటు చేసినఅన్న ప్రసాద కార్యక్రమంను బోయపల్లి సత్తి రెడ్డీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,నాయకులు కే ఎం రెడ్డి, జితేందర్ నాయక్, ఉమశంకర్, నల్లావెళ్ళి మురళీ, తిలక్ నాయక్,సంతోష్ నాయక్, కార్తీక్ పంతులు, కౌశిక్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులకు డిసిసిబి ఆధ్వర్యంలో సహాయం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 08: తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ సహాయ నిధికి తుంగతుర్తి నియోజకవర్గం లోని ఏడు పిఎసిఎస్ సొసైటీలు ఒక్కొక్క సొసైటీ కి 10000 చొప్పున మొత్తం 70 వేల రూపాయల చెక్కును తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం 70 వేల రూపాయల చెక్కును డిసిసిబి బ్యాంక్ కి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, నూతనకల్ పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, జాజిరెడ్డిగూడెం పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, తిరుమలగిరి పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, శాలిగౌరారం పిఎసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి ,మోత్కూర్ పిఎసిఎస్ చైర్మన్ పేలంపూడి వెంకటేశ్వర్లు, అడ్డగూడూరు పి ఎస్ ఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించిన మడి కొండ సీఐ పుల్యాల కిషన్



కాజీపేట అక్టోబర్ 8 ( నమస్తే హైదరాబాద్ ) జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా %ఝా% ఆదేశాల మేరకు సాయింత్రం 6:30 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని భట్టుపల్లి గ్రామంలో కొత్త చట్టాలను తెలియపరుస్తు, గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్పు,చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,డయల్100, సీసీటీవీ కెమెరాలు, ముసలి తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని, అలాగే మూడ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, మరియు సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి చెప్పినాము

ఈ కార్యక్రమానికి మడికొండ %జ ×% పుల్యాల కిషన్ %ూ ×% రాజబాబు, హెడ్ కానిస్టేబుల్స్ జయరాజ్ రాంచందర్ కానిస్టేబుల్ ఆఫీసర్స్ మరియు కళాబృందం ఇంచార్జి %ౌలూ×% శ్రీమతి నాగమణి సభ్యులు,%ఎజం% విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య, %ఎస్త్రం%, శ్రీనివాస్ , నారయణ,విక్రమ్ రాజు, చిరంజీవి, మరియు గ్రామ ప్రజలు 250 మంది పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గత వారం క్రితం ప్రమాదానికి గురై అపోలో హాస్పటల్లో చికిత్స తీసుకున్నారు ప్రస్తుతం బంజారాహిల్స్ లో నీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విశ్రాంతి తీసుకుంటున్నారు మంగళవారం విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఝాన్సీ రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## నాగం పెల్లి మహేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ సునీత నర్సింగరావు. తమ్ముడు మహేందర్ సరిత కుమార్తె నాగం పెల్లి లిఖిత 18 సంవత్సరాలు బ్రెయిన్ ట్యూమర్ తో గతవారం క్రితం మరణించగా మంగళవారం విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటి దగ్గరికి వెళ్లి లిఖిత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలోని,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మాజీ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వా మల్లేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

## కోతి ప్రవీణ్ తల్లిదండ్రులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ తండ్రి కోతి సోమల్లయ్య ఇటీవల ప్రమాదానికి గురై తొంటికి శాస్త్ర చికిత్స జరిగింది. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. అలాగే కోతి పద్మ జ్వరంతో అనారోగ్యానికి గురైంది విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారిద్దరిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, ఎలా సుందర్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

## దళిత ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

**తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న**



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 8: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై బెదిరింపు రాజకీయాలు, అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏ నియోజకవర్గ పరిధిలో లేని విధంగా, గతంలో పరిపాలించిన ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తూ ముఖ్యమంత్రి,మంత్రుల వద్దకు వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులను తీసుకువచ్చే క్రమంలో పనిచేస్తున్న దళిత ఎమ్మెల్యే పై కొంతమంది అగ్రవర్ణ నాయకులు సొంత పార్టీలోనే ఉంటూ సీనియర్ నాయకులమనే సాకుతో సొంత కోటరిని ఏర్పరచుకొని గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే పై,కాంగ్రెస్ పార్టీకి విరుద్ధంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఒక దళిత ఎమ్మెల్యేను విమర్శిస్తే తాము పెద్ద నాయకులం అవుతామనే అపోహాలో ఉండి మాట్లాడడం మూర?త్వం అన్నారు. కొంతమంది కావాలని ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలను పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఎమ్మెల్యేకు చేదోడు వాదోడుగా ఉంటూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న వజ్రేష్ యాదవ్, ముల్లి పావని జంగయ్య



ఘట్కేసర్ అక్టోబర్ 8 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో దేవీ శర నవరాత్రి ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల యాదవ్ ఆధ్వర్యం లో నాగులమ్మ గుడి ప్రక్కన నిర్వహిస్తున్నారు ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ముత్యాలు యాదవ్ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అక్టోబర్ 14 న పెద్ద ఎత్తున అమ్మవారి ఊరేగింపు సంబరాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంతం అంజిరెడ్డి, మామిండ్ల చిత్తారి యాదవ్, యూత్ నాయకులు మామిళ్ల కార్తీక్ యాదవ్,తొౌక మల్లేష్, మేకల సునీల్ కుమార్, రామకృష్ణ సామలేటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు..! హాజరైన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ డైరెక్టర్లు జంగాచారి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన బింగి యోగేష్ యాదవ్



నమస్తే హైదరాబాద్ (బోడుప్పల్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ద్వారకా నగర్ కాలనీ ఫేస్- 2 నుండి క్రాంతి నగర్ కాలనీ రోడ్ నంబర్ 4 వరకు వేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మెయిన్ లైన్ పనులను బింగి యోగేష్ యాదవ్ మున్సిపల్ అధికారి ఎ ఈ రాజశేఖర్ మరియు కాంట్రాక్టర్తో కలిసి పనులను పరిశీలించారు వీలైనంత త్వరగా కంప్లీట్ చేయాలని కాంట్రాక్టర్ కి చెప్పారు.

## కంసాలిడేటెడ్ ఉద్యోగులకు దసరా పండుగ లోపు జీతాలు చెల్లించాలి: పాలకుర్తి శేషగిరిరావు



హైదరాబాద్(నమస్తే హైదరాబాద్): రాష్ట్ర ప్రభుత్వం కంసాలిడేటెడ్ ఉద్యోగులకు ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదని చాలా మంది ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఈ పరిస్థితుల్లో, దసరా పండుగను ముందుగానే పరిగణనలోకి తీసుకుని, వారికి పూర్తి జీతాలు చెల్లించి న్యాయం చేయాలని గవర్నమెంట్ బిల్డర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ.. ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వారికి వేసవి కాలం నుంచి జీతాలు ఇవ్వకపోవడం వల్ల వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడిందన్నారు పండుగను సంతోషంగా జరుపుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని వారికి పూర్తి జీతాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు .

## అంబేద్కర్ నగర్లో బతుకమ్మ వేడుకలు



ఘట్కేసర్ అక్టోబర్ 8(నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో మహిళలు అందరు కలసి బతుకమ్మ వేడుకలు ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు..



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి) : దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవడంతో పాటు అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, రవీందర్ చారి, ప్రభాకర్ చారి,బాను ప్రకాష్, నరేందర్, జోసెఫ్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



నమస్తే హైదరాబాద్ : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధి గొల్లగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో అమ్మవారు లక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్వాల రామచంద్రయ్య, ఆలయ కమిటీ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ తూర్పు కృష్ణ, సభ్యులు మహేందర్, కుమార్, శ్రీనివాస్, భాస్కర్, ముకుంద గౌడ్, మనోహర్ గౌడ్, మన్మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



నమస్తే హైదరాబాద్ : చేవెళ్ల మండల పరిధి ఊరెళ్ల గ్రామ పారిశుధ్య కార్మికులకు మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని వారికి నూతన దుస్తులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే కార్మికుల శ్రమ ఎనలేనిదన్నారు. గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచడంలో వారిది గొప్ప పాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్, మాజీ ఉప సర్పంచ్ విఠలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి కోర్టుకు అక్కినేని నాగార్జున..



నమస్తే హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన విషయం తెలిసిందే. తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సురేఖ%ౌ% బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చే క్రమంలో.. అక్కినేని కుటుంబంతో లింక్‌పెడుతూ చేసిన కామెంట్స్ చేశారు. అక్కినేని నాగార్జున కుటుంబాన్ని, వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయితే కొండా సురేఖ కామెంట్స్‌పై నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. అక్కినేని నాగార్జున. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు వందకోట్లకు పరువు నష్టం దావా వేశారు. నాగార్జున.. అయితే.. మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం పిటిషన్‌పై నాంపల్లి కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. నాగార్జున తరపున సీనియర్ కౌన్సిల్ అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్ నాగార్జున స్టేట్‌మెంట్‌ను మంగళవారం రికార్డ్ చేస్తామని ధర్మాసనం తెలిపింది. నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలను కూడా నమోదు చేయాలని కోరారు ఆయన తరపు న్యాయవాది అశోక్ రెడ్డి. దీంతో విచారణను ఈ రోజుకు వాయిదా వేసింది నాంపల్లి కోర్టు.. ఈ నేపథ్యంలో ఇవాళ అక్కినేని నాగార్జున నాంపల్లి కోర్టులో హాజరుకానున్నారు. నాగార్జున స్టేట్‌మెంట్ ను ధర్మాసనం రికార్డు చేయనుంది. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలతో పాటు.. రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేసిన నాగార్జున.. ఇవాళ కోర్టులో ఎలాంటి స్టేట్ మెంట్ ఇస్తారు.. ఈ వ్యవహారంలో కోర్టు ఏ విధంగా స్పందిస్తుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకుంది.

# మీ ఆరోగ్యానికి సంజీవని లాంటివి..

గుండె జబ్బులు శరీరాన్ని బలహీనపరుస్తాయి.. ప్రాణాలకు కూడా పెను ముప్పుగా మారతాయి. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా గుండెపోటు కేసులు భారీగా పెరుగుతున్నాయి.. ఒక్క భారతదేశంలోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటు గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గుండెపోటు అనేది అనారోగ్యకరమైన జీవనశైలి వల్ల వచ్చే వ్యాధి.. గత కొన్ని దశాబ్దాలుగా మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు చాలా దిగజారాయి. అంతేకాకుండా ఇప్పుడు శారీరక శ్రమలు సైతం తగ్గిపోతున్నాయి.. ప్రజలు సహజమైన వాటిని తినకుండా ప్యాక్డ్ ఫుడ్స్ తినడం ప్రారంభించారు. ఇవన్నీ కూడా గుండె సమస్యలు, గుండెపోటుకు కారణమవుతున్నాయి. అందుకే.. ఈ ప్రాణాంతక సమస్యల నుంచి బయటపడాలంటే.. తినే ఆహారం నుంచి రోజువారి జీవనశైలిని మార్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

గుండెపోటు రాకుండా ఉండాలంటే ఏం తినాలి?

గుండెపోటు రాకుండా ఉండాలంటే ఆహారంలో మార్పులు చేసుకోవాలని.. డైటీషియన్లు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఈ ఐదు సూపర్ ఫుడ్స్ ను మీ డైట్ లో చేర్చుకుంటే గుండెపోటు ప్రమాదం నుంచి బయటపడొచ్చని నిపుణులు చెబుతున్నారు.

పస్తుత కాలంలో యువతతో పాటు వృద్ధుల్లోనూ గుండెపోటు కేసులు పెరుగుతున్నాయి. ఈ ముఖ్యమైన అవయవాన్ని జాగ్రత్తగా చూసుకోవడం మీ మొదటి ప్రాధాన్యతగా ఉండాలంటున్నారు. ట్రాన్స్ ఫ్యాట్, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహారం మీకు గుండెపోటును కలిగిస్తుంది. మరోవైపు, తక్కువ సోడియం, అధిక ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు, గింజలు, విత్తనాలు కలిగిన ఆహారం వాపు, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడానికి పనిచేస్తుందని



పేర్కొంటున్నారు. రెగ్యులర్ గా వీటిని తీసుకుంటే గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి వీటిని తీసుకోండి..

అవోకాడో: ఈ పండులో మోనోశాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది శరీరం నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. తద్వారా ప్లేక్/బ్లాక్ ఏర్పడటం, అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యంతో పాటు, అవకాడో క్యాన్సర్, ఆర్థరైటిస్, డిప్రెషన్/టెన్షన్, ఇన్ఫ్లమేషన్‌ను నివారించడంలో కూడా సహాయపడుతుంది.

విత్తనాలు: చియా విత్తనాలు, జనపనార విత్తనాలు, అవిసె గింజలు, గుమ్మడికాయ గింజలు, వాల్‌నట్స్ గుండె ఆరోగ్యానికి చాలామంచిది. ఈ విత్తనాలలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అధిక పరిమాణంలో ఉంటాయి. ఇవి గుండెను సమస్యల నుంచి కాపాడుతాయి..

దాల్చిన చెక్క: మసాలా దినుసు దాల్చిన చెక్క కొలెస్ట్రాల్, రక్తంలో గ్లూకోజ్ స్థాయిని తగ్గిస్తుంది. అందుకే దీనిని తీసుకోవడం చాలామంచిదని నిపుణులు చెబుతున్నారు.

ద్రాక్ష: ద్రాక్ష అనేది పొటాషియం స్టోర్‌హౌస్.. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అవి క్వెర్సెటిన్, రెస్వెరాట్రాల్ వంటి పాలీఫెనాల్స్‌తో సహా అద్భుతమైన యాంటీఆక్సిడెంట్లను కూడా కలిగి ఉంటాయి. ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గ్రేప్ సీడ్ ఆయిల్‌లో లినోలిక్ యాసిడ్ కూడా ఉంటుంది.. ఇది గుండె సమస్యలను నివారిస్తుంది.

వాల్నట్స్: ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ముఖ్యంగా ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్‌లో పుష్కలంగా ఉన్న వాల్‌నట్‌లను తీసుకోవడం వల్ల మీ గుండెలో మంటను తగ్గిస్తుంది. రక్తపోటును కూడా తగ్గిస్తుంది.

# సెలెబ్రిటీలు సైతం ఇష్టపడే ఎలక్ట్రిక్ స్కూటర్ ఇది



మన దేశీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకూ అందరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. పర్యావరణ హిత ప్రయాణంతో పాటు మెయింటెనెన్స్ లేకపోవడం, లోకల్ అవసరాలకు చక్కగా సరిపోతుండటంతో అందరూ వీటిని ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ ఇటీవల తన గ్యారేజీకి బీగాస్ ఆర్‌యూవీ 350 ఎలక్ట్రిక్ స్కూటర్ తీసుకొచ్చారు. ముంబైలోని విల్లే పార్లే నుంచి అర్జున్ తన కొత్త రైడ్‌ను ప్రారంభించి, అనేక చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆయన వద్ద ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్ బీగాస్ కంపెనీకి చెందినది. పూర్తి మెటల్ బాడీతో కూడిన ఆర్‌యూవీ ఇది. ఆర్‌యూవీ అంటే రగ్డ్ అర్బన్ వెహికల్. ఈ స్కూటర్ల స్పెసిఫికేషన్లు, ధరలు, ఇతర కీలక వివరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..బీగాస్ ఆర్‌యూవీ 350 ఈవీ..

బీగాస్ ఆర్‌యూవీ 350 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ ఏడాది జూన్‌లోనే భారత మార్కెట్లో విడుదలైంది. ఈ స్కూటర్ మూడు వేరియంట్‌లలో అందుబాటులో ఉంది. అందులో బేస్ లెక్స్ మోడల్, మిడ్-స్పెక్ ఈఎక్స్ మోడల్, టాప్-ఎండ్ మ్యాక్స్. యాక్టర్ అర్జున్ మ్యాక్స్ వేరియంట్‌ని కొనుగోలు చేశారు.

బీగాస్ ఆర్‌యూవీ 350 ఈవీ డిజైన్..స్కూటర్ సొగసైన, రెట్రో డిజైన్‌ను కలిగి ఉంది. ఇన్‌వీల్ హైపర్‌డ్రైవ్ మోటారును కలిగి ఉంది. ఇది గరిష్టంగా గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఈ స్కూటర్ టాప్ వేరియంట్ 3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ను కలిగి ఉంది. ఈ స్కూటర్ ఒక్కసారి చార్జ్ చేస్తే 120 కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. అయితే, ఇతర రెండు వేరియంట్‌లు 2.3కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ని కలిగి ఉంటాయి. ఇది సింగిల్ చార్జ్ పై 90 కిమీ డ్రైవింగ్ రేంజ్‌ను కలిగి ఉంటాయి.

బీగాస్ ఆర్‌యూవీ 350 ఈవీ ఫీచర్లు..

స్కూటర్‌లో 16-అంగుళాల అల్లాయ్ వీల్స్, నోటిఫికేషన్ అలర్ట్‌లు, నావిగేషన్ ప్రాంప్ట్‌లను అందించే 5-అంగుళాల కలర్ టీఎఫ్టీ డిస్‌ప్లే, హిల్-హోల్డ్ అసిస్టెన్స్, ఫాల్-సేఫ్ టెక్నాలజీ వంటి అనేక ముఖ్యమైన ఫీచర్లు ఉన్నాయి. వెనుకవైపు డ్రమ్ బ్రేక్‌లు, ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్క్, వెనుకవైపు ట్విన్ షాక్ అబ్జార్బర్‌లతో వస్తుంది. ఈ స్కూటర్ మూడు రైడింగ్ మోడ్‌లను పొందుతుంది. అవి ఎకో, రైడ్, స్పోర్ట్. అలాగే మూడు ఛార్జర్ ఎంపికలను అందిస్తుంది. అవి 500వాట్లు, 840వాట్లు, 1350వాట్ల ఫాస్ట్ ఛార్జర్. ఇది క్రూయిజ్ నియంత్రణను కలిగి ఉంది. పూర్తిగా ఛార్జ్ చేయడానికి 2 గంటల 35 నిమిషాలు మాత్రమే పడుతుంది.

బీగాస్ ఆర్‌యూవీ 350 ఈవీ ధర.. ఈ స్కూటర్ ఐదు రంగుల ఎంపికలలో అందుబాటులో ఉంది %-% మాగ్నెట్ గ్రే ట్రైర్‌లతో మిస్టిక్ గ్రీన్, ఆస్ట్రో బ్లూ, బ్లాక్, గ్రాఫైట్ గ్రే విత్ సన్‌సెట్ ఎల్లో వీల్స్, ఫ్రెరీ రెడ్ అండ్ బ్లాక్, చివరగా రూజ్ ఆరెంజ్ వీల్స్‌తో ప్లాటినం సిల్వర్.. దీనినే అర్జున్ కపూర్ కొనుగోలు చేశారు. ఇక ధరల విషయానికి వస్తే లెక్స్ వెర్షన్ ధర రూ. 1.09 లక్షలు (ఎక్స్-షోరూమ్), మిడ్-స్పెక్ ఈఎక్స్ వేరియంట్ ధర రూ. 1.24 లక్షలు (ఎక్స్-షోరూమ్), టాప్-ఎండ్ మ్యాక్స్ వేరియంట్ ధర రూ. 1.34 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

# ఒకే దెబ్బకు భువీ, బుమ్రా రికార్డులు బ్రేక్ చేయనున్న అర్షదీప్..

భారత్, బంగ్లాదేశ్ మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ బుధవారం ఢిల్లీలో జరగనుంది. తొలి మ్యాచ్‌లో గెలిచిన టీమిండియా రెండో మ్యాచ్‌లో కూడా గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని కోరుతోంది. ఈ సమయంలో, టీమిండియా ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా తన పేరు మీద పెద్ద రికార్డు సృష్టించగలడు. అర్ష్‌దీప్ సింగ్ భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా రికార్డులపై దృష్టి పెట్టాడు. అతను అత్యధిక వికెట్ల పరంగా ఈ బౌలర్లను అధిగమించగలడు.తొలి టీ20లో భారత జట్టు ఏకపక్ష విజయం సాధించింది. ఈ సమయంలో, అర్ష్‌దీప్ సింగ్ చాలా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 3.5 ఓవర్లలో 14 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. జట్టుకు తొలి వికెట్ అందించిన అతను.. ఆ తర్వాత బంగ్లాదేశ్ చివరి వికెట్‌ను కూడా తీశాడు. ఈ కారణంగా అర్ష్‌దీప్ సింగ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

అర్ష్‌దీప్ సింగ్ రెండవ అత్యంత విజయవంతమైన బౌలర్ అవుతాడా?

ఇప్పుడు రెండో టీ20 మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా వంటి బౌలర్లను అర్ష్‌దీప్ సింగ్ అధిగమించగలడు. అర్ష్‌దీప్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 55 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో 86 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో 5 వికెట్లు తీస్తే, అత్యధిక వికెట్ల పరంగా రెండో స్థానంలో నిలుస్తాడు. ప్రస్తుతం భారత్ తరపున అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు యుజ్వేంద్ర చాహల్ పేరిట ఉంది. 80 మ్యాచ్‌లు ఆడి 96 వికెట్లు తీశాడు. 87 మ్యాచుల్లో 90 వికెట్లు తీసిన భువనేశ్వర్ కుమార్ రెండో స్థానంలో ఉన్నాడు. జస్ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో ఉన్నాడు. 70 మ్యాచ్‌లు ఆడి 89 వికెట్లు తీశాడు. అయితే, అర్ష్‌దీప్ సింగ్ 5 వికెట్లు పడగొట్టిన వెంటనే ఈ బౌలర్లను అధిగమించి, చాహల్ వెనుకాల ఉంటాడు. నాలుగు వికెట్లు తీస్తే బుమ్రాను అధిగమించి భువనేశ్వర్ కుమార్‌ను సమం చేస్తాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..